


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 272 | 27 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8


## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన మంగళగిరికి చెందిన పఠాన్ జైనబ్ ఖాన్ ను అభినందించిన మంత్రి నారా లోకేష్



మంగళగిరి

పెయింటింగ్ లో భిన్నమైన శైలితో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన మంగళగిరికి చెందిన పఠాన్ జైనబ్ ఖాన్ ఆమె 7గంటలపాటు శ్రమించి, 318 విస్తరాకులను ఒకటిగా చేసి 10ఐ12 సైజులో సర్దార్ భగత్ సింగ్ చిత్రాన్ని ఆవిష్కరించారు మంగళగిరి నియోజకవర్గానికి చెందిన జైనబ్ ఖాన్ ఈ రికార్డు సాధించడం గర్వంగా భావిస్తున్నాను అని మంత్రి నారా లోకేష్ తెలియజేసారు .

# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

## అన్ని రకాల ఆర్జిత సేవలు రద్దు.. పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి

తిరుపతి:

శ్రీకాళహస్తి ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. క్యూలైన్లలో భారీగా భక్తులు బార్లు తీరారు. .బుధవారం తెల్లవారుజాము ఒంటిగంట నుంచే ఆలయ అధికారులు భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు. మహా లఘు దర్శనానికి మాత్రమే పరిమితం చేశారు. ఇవాళ రాత్రి ఒంటిగంటకు మహా లింగోద్భవం జరుగుతుంది.

ప్రత్యేక దర్శనాల ఏర్పాటు...

సామాన్య దర్శనంతో పాటు రూ. 200, 500 రూపాయల ప్రత్యేక దర్శనాలను అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కోసం రెండు గంటల సమయం పడుతోంది. మహాశివరాత్రి నేపథ్యంలో 13 రోజులపాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల కారణంగా శ్రీకాళహస్తి విద్యుత్కాంతులతో

2




# నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు

## ఎన్నికల ఫైటింగ్‌కు రెడీ..

### చేతులెత్తేసిన వైసీపీ.. టీడీపీకి పోటీ ఎవరంటే.. ఏపీలో కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు



2

## దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం అవసరంలేదు!: సుప్రీంకోర్టుకు కేంద్రం

దోషులుగా తేలిన నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్

సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్ర ప్రభుత్వం

ఆరేళ్ల నిషేధం సరిపోతుందని సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

ఢిల్లీ



# ముగిసిన కుంభమేళా...

నిరంతరం పర్యక్షించిన యూపీ సీఎం

శివరాత్రి పర్వదినం రోజున ముగిసిన కుంభమేళా

ప్రయాగ్ రాజ్ నుండి 4,500 బస్సులు, వందలాది ప్రత్యేక రైళ్లు ఏర్పాటు

ఇప్పటి వరకు 64 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్



## వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు..

### పోలీసుల విచారణలో 'తెలీదు.. గుర్తులేదు.. మరిచిపోయా' అని సమాధానాలు

అమరావతి:

వైఎస్సార్‌సీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ సిట్ పోలీసులు షాక్.ఇచ్చారు. అతనిపై మరో రెండు కేసులు నమోదు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారం అందించకుండా 128 మంది రైతులను మోసం చేయడంపై కేసు నమోదు చేశారు. అలాగే

2

## ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా: సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీలో ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్

ప్రధానికి పలు విజ్ఞప్తులు చేసినట్లు వెల్లడి

ఢిల్లీ

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఐదు ప్రధాన అంశాలపై ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్ కమ్

2



## తమిళ ప్రజలు తనను క్షమించాలన్న అమిత్ షా... ?

ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళమని అమిత్ షా వ్యాఖ్య

అలాంటి గొప్ప భాషలో మాట్లాడలేనందుకు క్షమించాలని కోరిన అమిత్ షా

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోతుందని జోస్యం

తమినాడు

ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళమని, అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని తమిళ ప్రజలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కోరారు. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది.

2



# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

దేదీప్యమానంగా విరాజిల్లుతోంది.

భగవంతుని దృష్టిలో అందరూ సమానులే...

శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా విమర్శలకు తావు లేకుండా శ్రీకాళహస్తి ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. భగవంతుని దృష్టిలో అందరూ సమానులేనని, సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని కొత్త మార్పులు చేశామన్నారు. గతంలో మాదిరి రాజకీయ స్వార్థంతో కాకుండా భక్తులందరికీ ఒకే రకమైన దర్శన భాగ్యం కల్పిస్తున్నామన్నారు. ఇకపై ప్రతి ఏటా ఇలాంటి పద్ధతినే శ్రీకాళహస్తి ఆలయంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యే లాగా ఆలయంలో తిష్ట వేసుకొని అయిన వారికి దగ్గరుండి దర్శనాన్ని కల్పించే పద్ధతికి తాను స్వస్తి పలకడమే మార్పుకు కారణమని చెప్పారు. ఈ ఏడాది ఆలయంలో కొనసాగుతున్న మహాశివరాత్రి దర్శనాలపై భక్తులందరూ చాలా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు

కాగా ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తి భక్తులతో కిటకిటలాడుతోంది. శివనామస్మరణతో మారుమోగిపోతోంది. భక్తులు బుధవారం తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. కాగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించి.. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. భక్తుల మనోభావాలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు

# ముగిసిన కుంభమేళా...

ప్రయాగ్‌రాజ్ కుంభమేళా ఈరోజుతో ముగియనుంది. ఈరోజు ముగింపునకు తోడు శివరాత్రి కావడంతో భక్తులు భారీగా తరలి వచ్చి, గంగలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ సహా పొరుగు రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

కుంభమేళా ముగియనున్న నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నుండి 4,500 బస్సులు, 350 ప్రత్యేక రైళ్లు దేశంలోని వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం కావడంతో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూం నుండి అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. కుంభమేళాకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర ప్రదేశ్ వెల్లడించింది. ఈ ఒక్కరోజు ఉదయం 11 గంటల వరకు 90 లక్షల మంది పుణ్యస్నానమాచరించినట్లు తెలిపింది.

# దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం అవసరంలేదు!: సుప్రీంకోర్టుకు కేంద్రం

క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవిత కాల నిషేధం చాలా కఠినమైనదని, ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల అనర్హత సరిపోతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోదని, క్రిమినల్ కేసులు ఉన్న రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని కోరుతూ అశ్విని ఉపాధ్యాయ్ అనే న్యాయవాది పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్రం అభిప్రాయం కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఈరోజు సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జీవితకాల నిషేధం అత్యంత కఠిన చర్య అని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోతుందని అఫిడవిట్‌లో పేర్కొంది. క్రిమినల్ కేసులలో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాలం నిషేధం విధించాలా? ఆరేళ్ల నిషేధం విధించాలా? అనేది పార్లమెంటు పరిధిలోని అంశమని కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. పార్లమెంటు ఇప్పటికే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆరేళ్ల నిషేధం విధించిందని సుప్రీంకోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తుది నిర్ణయాన్ని వెలువరించాల్సి ఉంది.

# వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు..

తెలప్రోలుకు చెందిన శ్రీధర్ రెడ్డి వివాదం సెట్టిల్మెంట్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు భూమిని కబ్జా చేసినందుకు వంశీ ఆయన అనుచరులుపై మరో కేసు నమోదు అయింది. సీట్ ఏర్పాటు తరువాత నిన్న ఒక్క రోజే గన్నవరం నియోజకవర్గంలో వంశీ ఆయన అనుచరులుపై మొత్తం మూడు కేసులు నమోదు నమోదయ్యాయి. వంశీపై నమోదైన కేసుల అన్ని సీట్‌కు ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు.

తెలీదు.. మరిచిపోయా.. గుర్తులేదు..

పోలీసుల విచారణలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ 'అదుర్స్' సినిమా చూపించారు. వంశీనే నిర్మించిన అదుర్స్ సినిమాలో హీరో కొన్ని సందర్భాల్లో 'తెలీదు.. గుర్తులేదు.. మరిచిపోయా' అని సమాధానాలు చెబుతాడు. ఈ డైలాగులనే పోలీసులు అడిగిన ప్రశ్నలకు.. "తెలీదు, గుర్తులేదు, మరచిపోయా" అని జవాబులు ఇచ్చినట్టు సమాచారం. గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న ముదునూరి సత్యవర్ధన్‌ను బెదిరించి, కిడ్నాప్ చేసిన కేసులో ప్రధాన నిందితుడు వల్లభనేని వంశీమోహన్, ఏడో నిందితుడు వెలినేని వెంకట శివరామకృష్ణప్రసాద్, ఎనిమిదో నిందితుడు నిమ్మ లక్ష్మీపతిని విజయవాడ జిల్లా జైలు నుంచి పోలీసులు మంగళవారం ఉదయం కస్టడీకి తీసుకున్నారు. ముందుగా ముగ్గురు నిందితులకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం అక్కడి నుంచి కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. ముగ్గురు నిందితులను విచారించడానికి ముగ్గురు ఏసీపీలు రంగంలోకి దిగారు. వల్లభనేని వంశీని సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్ విచారించారు. శివరామకృష్ణప్రసాద్‌ను ట్రాఫిక్ ఏసీపీ వంశీధర్‌గౌడ్, లక్ష్మీపతిని సీసీఎస్ ఏసీపీ వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. ఒక్కొక్క అధికారి ఒక్కొక్క నిందితుడికి సుమారు 30 ప్రశ్నలు సంధించారు. రెండు గంటల పాటు వారిని విచారించారు. కాగా.. విచారణాధికారి అడిగిన ప్రశ్నలకు కొన్నింటికి మాత్రమే వంశీ సమాధానాలు చెప్పారు. చాలా వాటికి అబద్ధాలు చెప్పారని విచారణాధికారులు భావిస్తున్నా రు. సత్యవర్ధన్ తనకు తెలియదని ముందుగా సమాధానమిచ్చారు.

కస్టడీని రద్దు చేయండి: కోర్టులో మెమో

మరోవైపు వంశీ మూడు రోజుల కస్టడీని రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మంగళవారం మెమో దాఖలైంది. నిందితుల తరఫు న్యాయవాది తానికొండ చిరంజీవి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఆ మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిందితులను విచారించే ప్రదేశం ముందుగా వారి తరఫున న్యాయవాదులకు తెలియజేయాలని, విచారణ సమయంలో మూడు నుంచి నాలుగుసార్లు నిందితులతో న్యాయవాదులు మాట్లాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విషయాలను దర్యాప్తు అధికారులు తమకు తెలియజేయలేదని, అందువల్ల పోలీసు కస్టడీని రద్దు చేయాలని కోరారు.

భోజనం వద్దు.. నీళ్లు చాలు

కాగా పోలీసుల విచారణ సమయంలో ఆహారం ముట్టుకోవడానికి వంశీ ఇష్టపడలేదని తెలిసింది. వంశీని విచారిస్తున్న ఏసీపీ దామోదర్ మధ్యాహ్న సమయంలో భోజనం చేయమని అడిగారు. తాను భోజనం చేయనని వంశీ సమాధానం ఇచ్చారు. ఏసీపీ రెండు, మూడుసార్లు అడిగినా ఆయన ఇదే సమాధానం చెప్పారు. ఉదయం నుంచి సాయం త్రం వరకు పలుమార్లు కాఫీ, టీ తాగుతారా.. అని అడిగినా వద్దని జవాబిచ్చారు. తాగడానికి నీళ్లు మాత్రం ఇవ్వమని కోరారు. మిగిలిన ఇద్దరు నిందితులు భోజనాలు చేశారు. జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు వంశీని గేటు బయటకు తీసుకురాగానే అక్కడే ఉన్న సిబ్బందికి ఆయన 'గుడ్‌మార్నింగ్' చెప్పారు.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు

అమరావతి:

ఏపీ లో కృష్ణా గుంటూరు , ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఎన్నికల నిర్వహణకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. కృష్ణా జిల్లా, మచిలీపట్నం నోబుల్ కళాశాల నుంచి ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు అధికారులు పంపుతున్నారు. నోబుల్ కాలేజీ నుంచి అవనిగడ్డ, మచిలీపట్నం పెడన నియోజకవర్గాలకు ఎన్నికల సామాగ్రిని తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. నోబుల్ కాలేజీ వద్ద పోలీసులకు ఆ శాఖ ఉన్నతాధికారులు ఎన్నికల డ్యూటీలు వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలకు కూడా ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు అధికారులు పటిష్ట బందోబస్తు నడుమ తరలిస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లా నందిగామకు ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణి చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది నందిగామ ఆర్డీవో కార్యాలయకు చేరుకుంది. నందిగామ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. నందిగామ నియోజకవర్గంలో 12 బూత్‌లు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 10 బూత్‌లు ఏర్పటు చేశారు. నందిగామ నియోజకవర్గంలో 12 బూత్‌లలో 8,958 ఓటర్లు తమ ఓటు హక్కును వినిమెగించుకోనున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో మొత్తం 10 బూత్‌లలో 6,975 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పటు చేశారు.

కాగా ఈ నెల 27న (గురువారం) జరిగే రెండు పట్టభద్రులు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నాం. గుంటూరు–కృష్ణా, ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు, విశాఖ–విజయనగరం, శ్రీకాకుళం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరగనుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో మొత్తం 6,62,100 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 60 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 939 పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రుల నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 10 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 22,493 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దీని కోసం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 123 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. కొత్త జిల్లాల ప్రాతిపదికన మొత్తం 17 జిల్లాల్లో పోలింగ్ కేంద్రాలు విస్తరించి ఉన్నాయి. పోలింగ్ కోసం 8,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశాం' అని వివేక్ యాదవ్ తెలిపారు.

కూటమి అభ్యర్థులకు మద్దతు.. పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వనున్నట్లు నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్య ఓట్లు వేయాలి. ఇప్పటికే డీఎస్సీ ప్రక్రియ చేపట్టారు. రెండేళ్లుగా ఆగిపోయిన కానిస్టేబుళ్ల దేహధారుఢ్య పరీక్షలు నిర్వహించారు. నిరుద్యోగులు, యువతకు కూటమి ప్రభుత్వంలోనే మేలు జరుగుతుంది' అని సిద్దిక్ అన్నారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ఘట్టం మంగళవారంతో ముగిసింది. ఎలాంటి కవ్వింపులు, దూషణలు, ఆరోపణాస్త్రాలు లేకుండా పట్టభద్రులు హుందాగా వ్యవహరించారు.

# ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా: సీఎం రేవంత్ రెడ్డి

రైల్ ప్రాజెక్ట్, డ్రైపోర్ట్, రక్షణ రంగ ప్రాజెక్టులకు సహకరించాలని, సెమీకండక్టర్ల ప్రాజెక్టు తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఐపీఎస్ ల కొరతపై ప్రధానికి వినతిపత్రం ఇచ్చారు. అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక ప్రధానితో సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఐదు రాష్ట్ర విజ్ఞప్తులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం అవసరం అని స్పష్టం చేశారు. క్యాబినెట్ ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్ లదేనని అన్నారు. ఈ ఐదు ప్రాజెక్టులు సాధించుకుని వస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. మెట్రో విస్తరణ అంశం కేంద్ర క్యాబినెట్ ముందుకు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అటు, బీఆర్ఎస్ నాయకత్వంపైనా రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారని, కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందారని వివరించారు. కేటీఆర్ బిజినెస్ పార్టనర్ కేదార్ దుబాయ్ లో అనుమానాస్పదంగా చనిపోయారని, ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు అని రేవంత్ వెల్లడించారు. ఈ మిస్టీరియస్ మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. వీటిపై ఎందుకు జ్యుడిషియల్ ఎంక్వైరీ కోరడంలేదని నిలదీశారు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై ఇప్పుడేమీ మాట్లాడబోనని, ప్రాజెక్టులపై సాంకేతిక నివేదికలు వచ్చాకే మాట్లాడతానని అన్నారు.

# తమిళ ప్రజలు తనను క్షమించాలన్న అమిత్ షా... ?

ఈ నేపథ్యంలో, తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన ఓ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకే ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. 2024 బీజేపీకి చారిత్రక ఏడాదిగా నిలిచిందని ఆయన అన్నారు.

అదే సంవత్సరం నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని, మహారాష్ట్ర, హర్యానా, ఇటీవల ఢిల్లీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని తెలిపారు. కుటుంబ రాజకీయాలను, అవినీతిని అంతం చేస్తూ 2026లో తాము విజయం సాధిస్తామని అన్నారు.

## ఎన్నికల కోడ్ పేరుతో అన్న సమారాధన ఆపేయడం దారుణం-
## భక్తులు ఇక్కట్లకు కూటమి ప్రభుత్వమే కారణం
## ముందుగా తెలిసి ఉంటే నేనే ఏర్పాటు చేసే వాడిని -రామన్న పాత్రుడు



రావికమతం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

గడచిన పదేళ్లుగా కళ్యాణపులోవ తిరుణాళ్ల లో లక్షలాది భక్తులకు ఏర్పాటు చేసే మహా అన్నసమారాధన కార్యక్రమం ఎన్నికల కోడ్ నెపంతో ఈ దఫా ఏర్పాటు చేయకపోవడం దారుణమని, కూటమి నాయకులు భక్తులకు అగచాట్లు మిగిల్చారని ముందుగా తెలియజేస్తే తానే గతంలో మాదిరిగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించే వాడినని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నపాత్రుడు బుధవారం విలేకరులకు తెలియజేశారు. కళ్యాణపులోవ తిరునాళ్లకు వచ్చే లక్షలాది మంది భక్తులకు పదేళ్ల క్రితం రామన్న పాత్రుడు భోజనాలను ఏర్పాటు చేశాడు. తదనంతరం ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుండడం, మరెవరిని ఏర్పాటు చేయనీకపోవడంతో తాను విరమించుకున్నానని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ నేపంతో అర్థాంతరంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిలిపివేశారని, బుధవారం తిరణాలకి వచ్చిన లక్షలాది మంది భక్తులు ఆకలితో అలమటించారన్నారు. తప్పించుకునే దారినితో మాట్లాడినట్లు ఉంది తప్ప ఎన్నికల కోడ్ ఎటువంటి ఆటంకాలు ఇవ్వదని, చాలాచోట్ల ప్రచార ఆర్భాటాలు లేకుండా మహాశివరాత్రికి ఈ ఏడాది అన్నదాన కార్యక్రమాలు జరిగాయని ఇక్కడ మాత్రం నిర్వహించకపోవడం శోచనీయమని అన్నారు. ముందుగా తెలియజేస్తే తానే ఏర్పాటు చేసే వాడినని భక్తులకు ఇబ్బందులు తప్పేవని వచ్చే ఏడాదైనా ఇటువంటి కార్యక్రమాలకు ముందుగా తెలియజేస్తే తనతోపాటు తనలాంటి వాళ్లెందరో భక్తులు మహా అన్నదానం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.




## ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి
## : జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పోలింగు అధికారులకు తెలిపారు. బుదవారం స్థానిక జి.వి.ఎం.సి. హైస్కూలులో ఏర్పాటు చేసిన ఉపాద్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పోలింగు సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సిబ్బంది అందరికీ శిక్షణ అందించడం జరిగిందని, ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో విలువైనవని, ఎన్నికల ప్రక్రియలో మీ సేవలు చాలా ముఖ్యమని తెలిపారు. ఎన్నికల సామగ్రి తీసుకున్న సిబ్బంది అన్నీ సరిగా ఉన్నది తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఓటర్లు అందరూ చదువుకున్నవారేనని, ఓటింగు పట్ల అవగాహన కలిగినవారేనని, అందువల్ల ఎటువంటి యిబ్బందులు రావని, సిబ్బంది అందరూ సమన్వయంతో పోలింగు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. పోలింగు సిబ్బంది పోలింగు కేంద్రాలకు వెళ్లుటకు, తిరిగి తీసుకొని వచ్చుటకు వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రూటు వారీగా వారిని తీసుకువెళ్లి, పోలింగు అనంతరం తిరిగి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. పోలింగు సిబ్బందికి కావలసిన భోజన, వసతి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేసారు. పోలింగు అనంతరం జివిఎంసి హైస్కూలు లో ఏర్పాటుచేసిన రిసెప్షను సెంటరులో బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ జాగ్రత్తగా అందజేయాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు పర్యవేక్షణలో పోలింగు సామగ్రి పంపిణీ చేసారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కొరకు 10 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పోలింగు ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ మరియు ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులు, సిబ్బందిని నియమించుట జరిగింది. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక మైక్రో ఆబ్సర్వర్ ని నియమించుట జరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రములో లోపల మరియు బయట 2 వెబ్ కెమరాలు ఏర్పాటు చేసి, పోలింగ్ ప్రక్రియ అంతటిని వెబ్ కాస్టింగ్ చేసి, దీనిని పర్యవేక్షించుటకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం రిపోర్ట్ తీసుకొనుటకుగాను కలెక్టరు కార్యాలయంలో ఏర్పాట్లు చేయడం జరిగింది. 24 పోలింగ్ కేంద్రాలకు 10 సెక్టార్ ఆఫీసర్లు మరియు 10 మంది రూట్ ఆఫీసర్లను నియమించారు. ఓటర్లు తమ ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకొనుటకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు మంచినీరు, ఎండ తగులకుండా టెంట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వి.వి.రమణ, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, ఎలక్షన్ సెక్టను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, తహాశీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.









## దుర్గాదేవి,పోతురాజు బాబు ఆలయాలకి విరాళం...

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి రొంబ్బ మహేష్ పుట్టినరోజు సందర్భంగా మాడుగుల బస్టాండ్ ఆవరణలో వెలసి ఉన్న దేవి తల్లి ఆలయ గోపురం నిర్మాణానికి పదివేల రూపాయలు నగదును, అలాగే మాడుగుల నుండి సాగరం వెళ్లే రహదారిలో మామిడి వారి కల్లాల వద్ద వెలసి ఉన్న పోతురాజు బాబు ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా జరుగుతున్న అన్న సమారాధనకు 5 వేలు రూపాయలు నగదును విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాడుగుల టౌన్ జనసేన నాయకులు, కార్యకర్తలు,ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా శివరాత్రి వేడుకలు....

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మహాశివరాత్రి పురస్కరించుకొని బుధవారం వివిధ దేవాలయాల్లో భక్తులు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాము నుండి భక్తులు సమీపంలో ఉన్న శివ క్షేత్రాలకు చేరుకుని ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. మాడుగుల లో ఉబ్బలింగేశ్వర, ఉమా భీమలింగేశ్వర, శ్రీ కృష్ణ భూపాలేశ్వర స్వామి, స్వర్గ లింగేశ్వర,శివగంగా పలు ఆలయాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.
మండలంలో పలు దేవాలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ తో పాటు అన్న సమారాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు శివపార్వతులను దర్శించుకోవడానికి పోటెత్తారు.




## హర హర మహాదేవ శంభో శంకర శివనామస్మరణతో
## మార్మోగిన శివ క్షేత్రాలు
## - కళ్యాణపులోవ తిరుణాళ్లకు పోటెత్తిన భక్తులు

రావికమతం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మహాశివరాత్రి సందర్భంగా బుధవారం నుంచి ప్రారంభమైన కళ్యాణపులోవ తిరునాళ్లకు భక్తులు యాత్రికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.






ఇక్కడే కళ్యాణపులావ రిజర్వాయర్లో పుణ్యా స్నానాలు ఆచరించి ఆపై పోతురాజు బాబుగా పిలవబడే శివాలయం పెద్దింటమ్మ తల్లిని దర్శించుకుని తరించారు. కళ్యాణ్ తిరునాళ్లకు యాటపల్లి జిల్లాల నుంచి యాత్రికులు భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. నర్సీపట్నం అనకాపల్లి ఆర్టీసీ డిపోల నుంచి 75 సర్వీసులు ఈరోజు తిరిగాయి. అయితే బైకులపై యాత్రికులు ఎక్కువగా రావడంతో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలపాటు ట్రాఫిక్ జామ్ అయింది. కొత్తకోట సిఐ కోటేశ్వరరావు హుటాహుటిన చేరుకొని సిబ్బందితో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఎండోమెంట్ ఈవో కిరణ్మయి తాసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో పలు సేవలను భక్తులకు అందించారు. భక్తులకు సౌకర్యాల కల్పించడంలో ఎండోమెంట్ తీవ్ర విఫలమైంది. పెద్దింటమ్మ ఆలయంలో సూలాలు వేశారు. ఈ ఏడాది భక్తులకు ఉచిత భోజన సౌకర్యం లేక విలవిల ఆడారు. ఆలయ ప్రాగణం వద్ద డిసిసిబి ఏర్పాటు చేసిన మజ్జిగ, ఆర్డబ్ల్యూఎస్ తాగునీటి పంపిణీ తో భక్తులు సేద తీరారు. రిజర్వాయర్ గట్టుపై ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి సిబ్బందికి కనీసం కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేదు. అనకాపల్లి క్రైమ్ ఏ ఎస్పీ మోహన్ రావు దంపతులు, నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ స్వామివారిని దర్శించుకున్నారు.

## వేల్పుల వీధి శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన్నారాయణ
## కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను
## మలసాల భరత్ కుమార్ కు అందజేసిన కమిటీ సభ్యులు



అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి పట్టణం వేల్పులవీధి లో శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన్నారాయణ స్వామి వార్ల కళ్యాణమహోత్సవం ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు రింగ్ రోడ్డు వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ కి అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఎల్ బి పి అగ్రహారంలో కాలిపోయిన పూరీలు ఇల్లు దగ్ధం

బుచ్చయ్యపేట **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

బుచ్చయ్య పేట మండలం ఎల్బిపి అగ్రహారం గ్రామంలో బుధవారం పూరీలు దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది వివరాలకు వెళితే గ్రామానికి చెందిన సానబోయిన అప్పారావు పూరిలులో గత కొన్నేళ్లుగా గా నివసిస్తున్నాడు . బుధవారం తన భార్యతో కలిసి పొలం పనులకు వెళ్ళగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. ఇంటి పై భాగాన ప్లాస్టిక్ పరదా ఉండడంతో ఇంటి లోపల మంటలు చెలరేగి పూర్తిగా ఖాళీ అయింది. స్థానికులు వెంటనే మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించుగా విఫలమయ్యారు. చోడవరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఇంటిలో ఉన్న నిత్యవసర వస్తువులు బట్టలు తో పాటు 40 వేల నగదు విలువైన పత్రాలు ఖాళీ బూడిదయ్యాయి సుమారు రెండు లక్షల 50 వేలు ఆస్తి నష్టం వాటిల్లందని అంచనా



వేశారు. అప్పారావుకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు బాధితులను మాజీ సర్పంచ్ తమరణ దాసు ఎంపీటీసీ. ఎల్లపు జగ్గారావు దొండ శ్రీను సాయం శేషు తదితరులు పరామర్శించారు.

## ఆలయానికి పంచలోహాల తలుపులు విరాళం..



మాడుగుల **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
మండలంలోని ఎం.కోడూరు గ్రామ దేవత మోదకొండమ్మ అమ్మవారికి అదే గ్రామానికి చెందిన గోకాడ కొండబాబు కుమారులు గంగరాజు, కొండలరావు, అలాగే అప్పాన వరాహమూర్తి కుమారులు రమణ బాబు,చిన్నం నాయుడు, చేతు నాయుడు 40 వేలు రూపాయలు విలువగల పంచలోహాల తలుపులను చేయించి బుధవారం ఆలయ కమిటీ చైర్మన్,గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పడాల అప్పలనాయుడు, ముమ్మిన రమణ బాబు,రాయపరెడ్డి కొండలరావు, మజ్జి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయ వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తాం -ఎమ్మెల్యే రాజు

బుచ్చయ్యపేట **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

గ్రామ. పెద్దలు,ఆలయ వంశం పర ధర్మకర్తలు అందరి ఏకాభిప్రాయంతో వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మరోసారి హామీ ఇచ్చారు.బుధవారం వడ్డాదిలో వెంకటేశ్వర స్వామి 152వ వార్షిక కళ్యాణోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఏకాభిప్రాయం లేనందువలన కల్యాణ మండపం నిర్మాణం నిలిచిపోయిందన్నారు.వెంకటేశ్వర స్వామికి గ్రామ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ దఫా ఖచ్చితంగా కళ్యాణ మండపాన్ని కట్టి తీరుతామన్నారు.వెంకన్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్త దొండా కన్నబాబు, దొండా శ్రీరామ్, ఎంపీపీ



డి.నాగేశ్వరీ దేవి ,కూటమి పార్టీల నేతలు గేదెల సత్యనారాయణ, దొండా సన్యాసిరావు,నరేష్, అడపా నరసింహామూర్తి,జి కోటేశ్వరరావు,మాజీ ఎంపీపీ దాడి గోవింద,ధర్మతేజ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ఎస్ఎన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మనసాల భరత్ కుమార్ ను సన్మానించిన అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి





అనకాపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
అనకాపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆదేశాల మేరకు నియమితులైన అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు బుధవారం అనకాపల్లి రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో భరత్ కుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## వడ్డాది వెంకన్నకు కళ్యాణరాట - హాజరైన ఎమ్మెల్యే రాజు

బుచ్చయ్యపేట **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
బుచ్చయ్యపేట, మండలంవడ్డాది గిరిజాంబ గిరిపై కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 152వ వార్షిక కళ్యాణోత్సవాలకు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం కళ్యాణరాట ప్రతిష్టించారు.అర్చకులు శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దొండా కన్నబాబు, వారి అన్న కుమారుడు దొండా శ్రీరామ్ శాస్త్రోక్తంగా పూజలు జరిపి కళ్యాణరాట వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు హాజరయ్యారు. స్వామివారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఎమ్మెల్యేని ధర్మకర్త ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ధర్మకర్త కన్నబాబు మాట్లాడుతూ మార్చి 9వ తేదీ రాత్రి స్వామివారి దొంగ పెళ్లితో ఉత్సవాలు ప్రారంభమై 15వ తేదీ పుష్పాంజలి సేవతో ముగుస్తాయి అన్నారు.10న స్వామివారి కళ్యాణం, 14న నాగవల్లి వసంతోత్సవం నిర్వహిస్తామన్నారు. శివరాత్రి నుండి ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభిస్తామన్నారు శివరాత్రి



నుండి ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యే రాజు గ్రామ పెద్దల సహకారంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ,కూటమి నేతలు అడపా నరసింహమూర్తి దొండా సన్యాసిరావు,దొండా నరేష్,దొండా నానాజీ, ధర్మ తేజ చైర్మన్ ఎస్ఎస్ఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లిలో శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

మునగపాక **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో వెలసిన దక్షిణేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను ఆలయ కమిటీ చైర్మన్, మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కొయిలాడ రమణ బాబు, నూక అప్పారావు తదితరులు పాల్గొన్నారు



## మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని శివాలయాలను సందర్శించిన రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ,మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**
ఈ రోజు మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా అనకాపల్లి పట్టణం, గవరపాలెం శ్రీ భోగలింగేశ్వర స్వామి వారిని శ్రీ సిద్ధిలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అనకాపల్లి మండలం, పిసినీకాడలోని స్వయంబూ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామీవారిని ఆయన దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.



# ఆన్లైన్ భద్రత కోసం తాజా సైబర్ బెదిరింపులు

## సైబర్ సెక్యూరిటీ ఉత్తమ పద్ధతులపై...
## మిట్స్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు..
## ముఖ్యఅతిథిగా హాజరైన సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్ డాక్టర్ గురురాజ్..

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)






మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (మిట్స్) కలశాలలోని కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ విభాగం వారు (ఏఐ, ఎం ఎల్ ) ఆన్‌లైన్ భద్రత కోసం తాజా సైబర్ బెదిరింపులు,సైబర్ సెక్యూరిటీ ఉత్తమ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని డి ఎక్స్ సి టెక్నాలజీలో లీడ్ సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్ డాక్టర్ గురురాజ్. పి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫిషింగ్ దాడులు, పాస్‌వర్డ్ నిర్వహణ, సురక్షిత బ్రౌజింగ్ అలవాట్లు, డేటా రక్షణ వ్యూహాలు వంటి కీలకమైన అంశాల పై ఆయన విద్యార్థులకు అవగహన కల్పించారు. సైబర్ దాడుల ప్రమాదాలు పెరుగుతున్నందున, వ్యక్తులు వారి వ్యక్తిగత,వృత్తిపరమైన డేటాను రక్షించుకోవడానికి జ్ఞానాన్ని సమకూర్చడంలో ఇటువంటి వర్క్‌షాప్‌లు చాలా అవసరమన్నారు.

వ్యాపారాలు,వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న సైబర్ దాడులకు, సున్నితమైన డేటాను రక్షించడానికి, సైబర్ ప్రమాదాలను తగ్గించడానికి అవసరమైన జ్ఞానం, సాధనాలతో ఉద్యోగులు, వ్యాపారాలు,కమ్యూనిటీ సభ్యులను సన్నద్ధం చేయడం ముఖ్య లక్ష్యంగా విద్యార్థులు మెలగాలని సూచించారు. డేటా ఉల్లంఘనలకు మానవ తప్పిదం ప్రధాన కారణాలలో ఒకటిగా ఉందని, ఫిషింగ్ దాడులు, రాన్సమ్‌వేర్,సోషల్ ఇంజనీరింగ్ స్కామ్‌లు మరింత అధునాతనంగా మారాయన్నారు. ఫిషింగ్ ఇమెయిల్‌లను గుర్తించడం, బలమైన పాస్‌వర్డ్‌లను సృష్టించడం, పరికరాలను భద్రపరచడంపై విద్యార్థులకు శిక్షణ అందించారు. సైబర్ సెక్యూరిటీ ఇకపై కేవలం ఐటీ సమస్య కాదని, ఇది వ్యాపార అత్యవసరమని చెప్పారు. సైబర్ బెదిరింపులు అభివృద్ధి చెందుతున్నందున, ఇలాంటి చొరవలు డిజిటల్ యుగంలో సమాచారం, అప్రమత్తంగా ఉండటం చాలా అవసరమని తెలియజేశారు. సరైన జ్ఞానం,సాధనాలతో, వ్యక్తులు, సంస్థలు సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ఆటుపోట్లను తిప్పికొట్టగలవన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీ. రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ పద్మ, కో ఆర్డినేటర్ గీతాంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పవిత్రమైన మహాశివరాత్రి రోజున..

## కుంభమేళాలో స్నానాలు చేసిన బి సి వై రాష్ట్ర అధ్యక్షులు...
## బోడె రామచంద్ర యాదవ్..

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఎంతో పవిత్రమైన మహాశివరాత్రి రోజున ప్రయోగరాజ్ లో జరుగుతున్న కుంభమేళాలో భారత చైతన్య యువజన శ్రామిక పార్టీ( బీసీవై ) రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ స్నానాలు చేశారు. వేద పండితులు రామచంద్ర యాదవ్ కు ఘన స్వాగతం పలికి పుష్కర ఘాట్లు వద్ద స్నానాలు నిర్వహించారు. రామచంద్ర యాదవ్ కుంభమేళాలో స్నానాలు చేయడం ఇది మూడోసారి. దేశవ్యాప్తంగా కోటాదిమంది ఎంతో భక్తి శ్రద్ధలతో కుంభమేళాలో పాల్గొని స్నానాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రిలు, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, దేశ విదేశాల నుండి వచ్చిన ఇతర ముఖ్యులు కుంభమేళాలో పాల్గొన్నారు. ఇలా ప్రముఖుల జాబితాలో ఉన్న బోడె రామచంద్ర






యాదవ్ కూడా అక్కడ జరుగుతున్న కుంభమేళా కార్యక్రమాల్లో పాల్గొని తన భక్తిని చాటుకున్నారు. హిందువులకు ఎంతో ముఖ్యమైన ఈ కుంభమేళాలో తాను భక్తిశ్రద్ధలతో స్నానాలు చేసి భారతదేశం సుభిక్షంగా ఉండాలని, రైతులకు అంతా శుభాలు కలగాలని మహాశివున్ని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన..

## మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు...
## కంచర్ల శ్రీనివాసులు నాయుడు..
## మాజీ సైనికుల సమస్యలు పరిష్కారం చేయాలని వినతి..

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే షాజహాన్ భాషతో కలిసి ముఖ్యమంత్రితో మాజీ సైనికుల సమస్యల గురించి కంచర్ల శ్రీనివాసులు నాయుడు చర్చించారు. ముఖ్యంగా మాజీ సైనికుల పేరుతో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని, వారికి ఇళ్ల స్థలాలకు కేటాయించాలని కోరారు. అదేవిధంగా మాజీ సైనికుల కుటుంబాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ముఖ్యమంత్రి మాజీ సైనికుల సమస్యలను పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.






# ఏఎస్ పేటలో శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్



కసింకోట ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలం ఏఎస్ పేటలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ యువ నాయకులు మలసాల కుమార్ రాజా కశింకోట మండలం వారి స్వగ్రామం ఏ ఎస్ పేటలో ఉమాసోమలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా మహాశివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎస్ పేటలో శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్



కసింకోట ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలం ఏఎస్ పేటలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ యువ నాయకులు మలసాల కుమార్ రాజా కశింకోట మండలం వారి స్వగ్రామం ఏ ఎస్ పేటలో ఉమాసోమలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా మహాశివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరబుపాలెంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

మునగపాక( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం అరబుపాలెం గ్రామంలో రైతు సంఘం ఆద్వర్యంలో శివరాత్రి ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుంచి రైతులు గ్రామస్తులు మహిళలు నాగేంద్రుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 3000 మంది కి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు ఆడారి పైడికొండ,ప్రధాన కార్యదర్శి యల్లపు నాగేశ్వరావు, గ్రామ ఉపసర్పంచ్ దొడ్డి బుజ్జి,ఆదారి యోగిస్వరరావు,కాంద్రేగుల నాయుడు,కోయిలాడ చిన్న ఎర్రయ్య నాయుడు,బిడ్డెడ గంగాధర్, పంచాయతీ వార్డు మెంబర్ పారు నాయుడు తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం

## జిల్లా కలెక్టర్ నాగరాణి.



భీమవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

:తూర్పు – పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు పశ్చిమగోదావరి జిల్లాలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.రెవెన్యూ అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికకు అవసరమైన పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 70,052 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 39,863 మంది పురుషులు కాగా, 30,187 మంది మహిళా ఓటర్లు, ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 93 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో భీమవరం డివిజన్లో 29, నరసాపురం డివిజన్లో 33, తాడేపల్లిగూడెం డివిజన్లో 31 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్దా ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమేరాల ద్వారా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని, దీంతోపాటు పోలింగ్ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేస్తారని తెలిపారు. ఫిబ్రవరి 27 గురువారం ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటర్లు ప్రభుత్వం నిర్దేశించిన 11 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయడానికి మొత్తం 585 మంది పోలింగ్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీరిలో 117 మంది చొప్పున ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 234 మంది పోలింగ్ అధికారులు, 117 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఒక ఏపిఓ, ఇద్దరు అదనపు పోలింగ్ అధికారులు, ఒక సూక్ష్మ పరిశీలకులను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్‌డిఓ కార్యాలయాలవద్ద డిస్ట్రీబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నరసాపురం, భీమవరం డివిజన్లో 6 రూట్లు చొప్పున, తాడేపల్లిగూడెం డివిజన్లో 5 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కో రూట్ పర్యవేక్షణకు ఒక రూట్ ఆఫీసర్, ఒక సెక్టార్ ఆఫీసర్‌ను నియమించినట్లు తెలిపారు. ఆర్‌డిఓ కార్యాలయాలవద్ద పోలింగ్ సిబ్బందికి బుధవారం ఉదయమే ఎన్నికల సామగ్రిని అందజేయడం జరిగిందని, బస్సుల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలివెళ్లరన్నారు. ఈ ప్రక్రియను ఎంఎల్‌సి ఎన్నికలకు ఏఆర్‌ఓగా వ్యవహరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, ఆయా డివిజన్ల ఆర్‌డిఓలు పర్యవేక్షణలో పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మద్యం సీసాల స్వాధీనం వ్యక్తి పై కేసు నమోదు

భీమవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



భీమవరం పట్టణంలో బి.వి.ఆర్ ఎస్టేట్స్ సమీపంలో భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు తమ సిబ్బందితో కలిసి నేతల నరసింహ వెంకట వరప్రసాద్ అనే వ్యక్తి వద్ద నుండి 6 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సీఐ కె బలరామరాజు తెలియజేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు పి.వి.వి.ఎన్ ఉమామహేశ్వరరావు, పి సునీల్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని వారు తెలిపారు. బెల్ట్ షాపుల గురించి సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే భీమవరం ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కు 94409 02439 అనే నెంబర్ లో సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తి యొక్క వివరములు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్.

పాలకొల్లు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు.

బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పంచారామాలలో ఒక్కటైన పాలకొల్లు శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తోట అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోత్రనామాలతో అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ బయట భక్తులు కొరకు ఏర్పాటు చేసిన పులిహర ప్రసాద వితరణను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా భక్తులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో తహసిల్దార్ దుర్గా కిషోర్, ఆలయం ఇ ఓ సిహెచ్ రంగారావు తదితరులు ఉన్నారు.

# కూల్చివేతలపై నిరసన కార్యక్రమం నిర్వహించిన సిపిఎం....

ఉండి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




పేద ప్రజలు చిరు వ్యాపారాల పైన డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు వైఖరిపై సిపిఎం జిల్లా నాయకుడు ధనికొండ శ్రీనివాస్ నిరసన వ్యక్తం చేశారు బుధవారం ఉండి మెయిన్ సెంటర్లో కూల్చివేతకు గురైన సిపిఎం కార్యాలయం ను సిపిఎం మండల కార్యదర్శి చీరల శేషు ఆధ్వర్యంలో పరిశీలించిన అనంతరం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధనికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి ముసుగులో పేద ప్రజల పైన చిరు వ్యాపారాల పైన స్థానిక ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఆక్రమణల తొలగింపు పేరిట వారికి నిలువ నీడ లేకుండా చేస్తున్నారని అన్నారు నిస్వార్థంగా రఘురామకృష్ణంరాజు పని చేయాలనుకుంటే బడా బాబుల ఆక్రమణలో ఉన్న బందరు పుంత ను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ పరం చేయాలని ఆయన కోరారు ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమించినట్లయితే వారికి ముందస్తుగా నోటీసులు ఇచ్చి గడువు లోగా ఖాళీ చేయించకపోతే అప్పుడు అధికారులు చర్యలు చేపట్టవచ్చని కానీ తమకు ఎటువంటి నోటీసులు గాని గడువు గాని ఇవ్వకుండా జెసిబి ని తీసుకువచ్చి తమ సిపిఎం కార్యాలయాన్ని కూల్చడం సరైన పద్ధతి కాదని . స్థానిక ఎమ్మెల్యే వైఖరికి వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతుందనే ఉంటుందన్నారు. ఐ భీమవరంలో గొట్టుముక్కల సత్యనారాయణ రాజు అనే వ్యక్తికి చెందిన భవంతిని తొలగించాలని అధికారులు మార్కింగ్ చేయగా దానిని ఇప్పటికీ తొలగించకుండా ఉండటం చూస్తుంటే అధికారులు కేవలం నిరుపేదలపైనే ప్రతాపం చూపిస్తూ బడా బాబులకు ఊడిగం చేస్తున్నట్లు తేటతెల్లమవుతుందన్నారు ఇప్పటివరకు ఆక్రమణలు తొలగించిన చోట అభివృద్ధి ఏదైనా చేశారా అని వారు ప్రశ్నించారు ఇదంతా కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెప్పుకోసం చేస్తున్నట్లుగా అనిపిస్తుంది అన్నారు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వైఖరికి వ్యతిరేకంగా నిర్వహించే ఉద్యమానికి నిరుపేదలు చిరు వ్యాపారులు కార్మికులు సహకరించాలని సిపిఎం సీనియర్ నాయకులు మునుకోలు వైకుంఠరావు అన్నారు. అధికారం శాశ్వతం కాదని ప్రజలు నిరూపించే రోజు దగ్గర్లోనే ఉందని సిపిఎం మండల కార్యదర్శి చీరల శేషు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకూరి వెంకటరత్నం కొట్టాడ వెంకటేశ్వరరావు చీరల శ్రీనివాస్ మోపిదేవి రాము కడలి నాగేశ్వరరావు సావు వెంకన్న ఏలూరు వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్బంగా భక్తులకు పులిహోర మజ్జిగ మంచినీళ్ల ప్యాకెట్ల పంపిని చేసిన సిపిఐ ఎం ఎంల్ పార్టీ రాష్ట్రా కార్యదర్శి పలివెల వీరబాబు

సీతానగరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




సీతానగరం :- మండలం లో సిపిఐ ఎం ఎంల్ కార్యాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా పట్టిసీమ వీరభద్రుని దర్శించుకునేందుకు ఆలయానికి వెళ్ళే భక్తులకు సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పులిహోర ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచినీళ్ల ప్యాకెట్లు వేలాదిగా వెళ్లే భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు తన వంతు సాయంగా తన సొంత ఖర్చుతో పంపిణీ చేయడం జరిగిందని వచ్చే భక్తుడు వీరభద్రుని దర్శించుకుని క్షేమంగా వెళ్లాలని అన్నారు. గోదావరి నది ప్రమాదం వద్ద భక్తులు సురక్షితంగా ఉండాలని సురక్షితమైన జాగ్రత్తలు తీసుకోవాలని పలివెల అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ మహిళా సభ్యురాలు పలివెల జ్యోతి, నందమూరి చిట్టి స్వామి,సిద్దె రామకృష్ణ, పలివెల కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివుని చల్లని ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి

### వీరంపాలెం క్షేత్రాన్ని దర్శించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్మోహన్.

తాడేపల్లిగూడెం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)







మహా శివుని చల్లని కరుణ ,కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు,జిల్లా కలెక్టర్ నాగరాణి,చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆకాంక్షించారు. శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పంచాయతన క్షేత్రంలో బుధవారం స్వామివారి మహా కుంభాభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం వీరంపాలెం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను కాశీ మాదిరిగా నిర్వహిస్తూ దానిలో తమను భాగస్వాములను చేసిన వెంకటరమణ శాస్త్రికి రుణపడి ఉంటామన్నారు. మహ శివునిఆశీస్సులతో రాష్ట్రం,అందరూ సుభీక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ గత వైసిపి హయాంలో నిర్బంధాల పాలన సాగిందని ఆ సమయంలో వీరంపాలెం దర్శించుకునే అవకాశం తనకు కలగలేదని మళ్లీ ఆయన ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రజామోదమైన కూటమి ప్రభుత్వ పాలన మొదలైంది అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు మంచి జరుగుతుందని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ చదలవాడ నాగరాణి, మాట్లాడుతూ దేవదేవుని ఆశీస్సులతో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంభమేళ జలం పంపిణీ చేసిన జీకే ఆనంద్

తాడేపల్లిగూడెం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




కుంబమేళాలోని త్రివేణి సంగమం వద్ద నిర్వహించిన కుంబమేళా జలాన్ని తాడేపల్లిగూడెంకు చెందిన జీకే ఆనంద్, శశి కళ దంపతులు తాడేపల్లిగూడెంలో హిందు బంధువులకు బుధవారం శివరాత్రి సందర్భంగా పంపిణీ చేశారు. కుంబమేళాకు వెళ్లాలని అందరు హిందువులకు కోరిక ఉన్న ఆర్థికంగా, సదుపాయాలు దొరక్క కొన్ని కారణాల రిత్యా కుంబమేళా కు వెళ్లని వారికోసం పవిత్ర జలం అందించాలని సంకల్పిం చామని జీకే ఆనంద్ పేర్కొన్నారు. ఆ జలంభక్తులందరికీ ఇవ్వాలన్నదే తమ సం కల్పమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, నాయకులు ఏరు బండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటిపై అధికారుల నిర్లక్ష్యపు వైఖరి

ఉండి::( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉండి గ్రామంలోని తాగునీటిపై సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరి అలంబిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి గ్రామ పంచాయతీ కార్యాలయానికి అతి సమీపంలో ఉన్న మార్కెట్ పక్కనున్న చెరువులో దాదాపు పది రోజుల క్రితం చేపలు పట్టగా మిగిలిన నీటిని బయటకు తరలించకుండా అదే నీటిలో పంచాయతీ అధికారులు కనీసం చెరువు శుభ్రం చేయకపోగా కనీసం బ్లీచింగ్ చెల్లించకుండా నీటిని చెరువులో నింపారని చెరువు చుట్టుపక్కల చనిపోయిన చేపలతో దుర్వాసన వస్తుందని అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని తాగునీరు కూడా దుర్వాసన వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు ప్రజల ఆరోగ్యంతో సంబంధిత పంచాయతీ అధికారులు పాలకవర్గ సభ్యులు ఆటలాడుకుంటున్నారని ఇది ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు తాగునీటి చెరువుపై శ్రద్ధచూపి స్వచ్ఛమైన నీరును ప్రజలకు అందించాలని వారు కోరుతున్నారు. డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు స్వచ్ఛమైన తాగునీరును ప్రజలకి అందించాలని మంచి ఉద్దేశంతో కాలువలు ఆధునీకరణ పనులు చేస్తూ మైక్రో ఫిల్టర్ బెడ్లను కూడా ఏర్పాటు చేస్తున్న కానీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యపు వైఖరి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వారు అంటున్నారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్ల డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఆశయాలు నెరవేరడం లేదని నిర్లక్ష్యపు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. వేసవి రాకముందే గ్రామంలో ఇటువంటి పరిస్థితి ఉంటే వేసవికాలం పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శివలింగానికి పాలాభిషేకం చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి




తాడేపల్లిగూడెం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం గ్రామంలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. ఏటా కార్తీక పౌర్ణమి, మహాశివరాత్రి పర్వదినాల్లో రెండుసార్లు మాత్రమే దర్శనానికి వీలుపడే స్పటిక లింగాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. శివలింగానికి నెయ్యి, పాలాభిషేకం చేశారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రశాంతమైన వాతావరణంలో నెలకొల్పబడిన ఈ శైవ క్షేత్రం భారతదేశంలో రెండవ దక్షిణ కాశీగా వెలుగొందుతుందని ఒకపక్క లింగాకారంలోని ఈశ్వరుడు, మరో పక్క స్పటిక లింగం ఆకాశ గంగ పార్వతి పరమేశ్వరుల విగ్రహాలతో పాటు 108 దేవతామూర్తులు ఆలయాలు ఒకే ప్రాంగణంలో దర్శనమిస్తాయని పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మొదటిసారిగా ఈ పీఠమునకు రావడం జరిగినదన్నారు. శివలింగం అభిషేకంలో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ దేవ దేవుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుచున్నాను అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

ఈ సందర్భంలో ఆలయ పీఠాధిపతి శ్రీ గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తల్లిదండ్రులు, తహసిల్దార్ ఏం.సునీల్ కుమార్, తదితరులు ఉన్నారు.

# టీడీపీ ముస్లింల పక్షపాతిగా ఉండాలంటే వక్ఫ్ బిల్లుపై వ్యతిరేకత చూపాలి

### మా అధ్యక్షుడు జవహర్ ఆలీ







కాకినాడ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

( ఉదయం ధ్వని ): ముస్లింల పక్షపాతిగా టీడీపీ చెప్పుకోవాలంటే వక్ఫ్ బిల్లును పార్లమెంట్లో వెనక్కు తీసుకునేలా వ్యవహరించాలని ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ (మా) కోరింది. పార్లమెంట్లో ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఆపగల బలం టీడీపీ కూటమికి ఉందని అందువల్ల ముస్లిం ప్రయోజనాలు కాపాడాలని మా అధ్యక్షుడు మహమ్మద్ జవహర్ అలీ సూచించారు. బుధవారం జేఎన్టీయూ వద్ద ఉన్న మేవా ఫంక్షన్ హాల్లో మా ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు జవహర్ ఆలీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని దీనికి రాష్ట్ర ప్రభుత్వం చట్టరూపం కాకుండా ఉపసంహరించేలా చేయాలని చెప్పారు. ఈ సవరణ బిల్లు వల్ల ముస్లిం ఆస్తులు, ముస్లిం సమూహం పైన తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సవరణల వల్ల ఒక వక్ఫ్ బోర్డులో స్వతంత్రం తగ్గించి వాటి నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ అజమాయిషి పెరగడమే కాక ఆస్తుల పరిరక్షణకు హానికరంగా మారుతాయన్నారు. ఈ బిల్లును వక్ఫ్ బోర్డుతో పాటు ముస్లిం సంఘాలు ఇతర పౌర సమాజ సంస్థలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణల కోసం 31 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటు కమిటీ ఏర్పాటు (జెపీసి) వేసిందని వీరు బిల్లును సమగ్రంగా పరిశీలించి ముస్లిం పెద్దల అభిప్రాయాలను సేకరణ చేస్తారన్నారు. ఆ విధంగా ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంట్ కమిటీలో అత్యధికమంది పాలకపక్షాల వారు ఉండటం వల్ల ఈ బిల్లు వారికే అనుకూలంగా చెందే అవకాశం ఉందన్నారు. ఈ బిల్లు సవరణలు చేస్తే వక్ఫ్ ఆస్తులను భూకబ్జా, మాఫియాలు ప్రోత్సహించేందుకు అవకాశం ఉందని పలు మసీద్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు ఆరోపించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాన్ని పార్లమెంటులో టీడీపీ కూటమి ప్రభుత్వం ఉపసంహరించేలా చేయాలని ఆలీ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో మా సభ్యులు ఎస్ ఎజాజుద్దీన్, మహమ్మద్ ఇక్బాల్ ఇక్బాల్ ఆలీ, ఆల్తాఫ్ మహమ్మద్, మహమ్మద్ సియాజుద్దీన్, సయ్యద్ సాలార్, దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఊబిలో చిక్కుకున్న బాబాయ్, అబ్బాయ్

### చెరువులో స్నానానికి దిగి ఊబి లో కూరుకుపోయిన బాబాయ్‌ను రక్షించబో యిన అబ్బాయ్ కూడా ఊబిలో చిక్కుకున్నాడు.

### గాలింపు చర్యలు పర్యవేక్షిస్తున్న డీఎస్పీ

### లభ్యంకాని ఆచూకీ

ఏలూరు క్రైం/పెదపాడు,
:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



చెరువులో స్నానానికి దిగి ఊబి లో కూరుకుపోయిన బాబాయ్‌ను రక్షించబో యిన అబ్బాయ్ కూడా ఊబిలో చిక్కుకున్నాడు. వారిద్దరూ కాపాడమని కేకలు వేసినా స్థానికులు నిస్సహాయంగా నిలబడి పోయారు. అగ్నిమాపక శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వట్లూరుకు చెందిన జిజ్జువరపు వెంక టేశ్వరరావు (50), అతని తమ్ముడి కుమారుడైన జిజ్జువరపు సుబ్రహ్మణ్యం (30) కుటుంబంతో కలిసి బుధవారం బలివే ఆలయానికి వెళ్లి మధ్యాహ్నం తిరిగి వచ్చారు. వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, మరికొంత మంది సాయంత్రం గ్రామంలోని చెరువుగట్టుపై కూర్చున్నారు. స్నానం చేస్తానని వెంకటేశ్వరరావు చెరువులోకి దిగి ఊబిలో దిగబడ్డాడు. బాబాయ్‌ను కాపాడు కోవాలని సుబ్రహ్మణ్యం కూడా దిగాడు. ఇద్దరూ ఒకరినొకరు పట్టుకుని ఊబిలో కూరుకుపోతూ కాపాడాలంటూ కేకలు వేశారు. స్థానికులు చూస్తుండగానే క్షణాల్లోనే నీటమునిగి పోయారు. సమాచారం అందుకున్న ఏలూరు జిల్లా అద నపు అగ్నిమాపక శాఖ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని గాలింపు చేపట్టారు. మరోవైపు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, త్రీటౌన్ సీఐ వి కోటేశ్వర రావు, ఎస్ఐ రాంబాబు, సిబ్బంది రాత్రి ఏడు గంటల వరకూ గాలింపు చేపట్టినా ఆచూకీ కానరాలేదు. చివరకు రెస్క్యూటీమ్ తమ ప్రయత్నాలను నిలిపివేసింది. బంధువులు, కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని తమ వారి కోసం తల్లడిల్లిపోతూ రోదించడం చూపరులను కలచివేశాయి.


# ద్వారపూడి లో భారీ శివుడి విగ్రహం...

## 60 అడుగుల ఎత్తు.. 100 అడుగుల వెడల్పు...

## రూ 50 లక్షల వ్యయం...

## దేశంలోనే మూడో అతిపెద్ద విగ్రహం...

మండపేట :( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఆంధ్ర శబరిమలై గా పేరుందిన ద్వారపూడి కి మరింత శోభను తెస్తూ నిలువెత్తు ఆదియోగి విగ్రహం సర్వాంగ సుందరం గా ముస్తాబయింది. రాష్ట్రంలో మొదటి, దేశంలో మూడో అతిపెద్ద 60 అడుగుల ఎత్తు 100 అడుగుల వెడల్పుతో యోగముద్రంలో ఉన్న ముక్కంటి విగ్రహాన్ని తీర్చిదిద్దారు. మహాశివరాత్రి పర్వదినమైన బుధవారం దీనిని ప్రారంభిస్తారు. వస్త్ర మార్కెట్ కు పేరొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్వారపూడిలో ఎస్ఎల్ కనకరాజు గురుస్వామి 1983లో అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించారు. సింహం నోట్లో నుంచి దుర్గామాత ఆలయానికి సింహం జూలు పై నుండి అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లేలా నిర్మించడం దీని ప్రత్యేకత. కేరళలోని శబరిమలై వెళ్ళలేని స్వాములు రాష్ట్ర నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి ఇరుముళ్ళు సమర్పిస్తూ ఉంటారు. అనతి కాలంలో ఇది ఆంధ్ర శబరిమలై గా గుర్తింపు పొందింది. ఈ ప్రాంతం లో దుర్గాదేవి, పంచముఖ ఆంజనేయస్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు 45 అడుగుల ఏకశిలా శివలింగం శివాలయం భూగర్భ జ్యోతిర్లింగాలయం సాయిబాబా నక్షత్రాలయం నాగమ్మ తల్లి తదితర 35 పైగా ఆలయాలను ఈక్కడ నిర్మించారు. దీంతో ద్వారపూడి ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరు వచ్చింది. శివాలయాన్ని అనుకుని అతిపెద్ద ఆదియోగ విగ్రహం ఏర్పాటుకు గత ఏడాది జనవరి 3 ఆలయ కమిటీ శ్రీకారం చుట్టింది. అనపర్తి మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి వీరరాఘవ ఆధ్వర్యంలో నిరాటంకంగా విగ్రహ నిర్మాణం సాగింది. క్రింది భాగంలో స్లాప్ వేసి నవదుర్గమాతలను విగ్రహాలను ఏర్పాటు చేశారు. పై భాగంలో 100 అడుగులు వెడల్పు 60 అడుగుల ఎత్తులో ఆదియోగి విగ్రహం ఉంటుంది. విగ్రహం లోపలికి భాగంలో శివలింగాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అక్కడ కూర్చుని ధ్యానం చేసుకునేలా ఏర్పాటు చేశారు. విగ్రహం తయారీకి రూ 50 లక్ష లు ఖర్చు అయింది. దేశంలోనే అతిపెద్ద ఆదియోగ విగ్రహం కోయంబత్తూర్ లో 112 అడుగుల పొడవు 82 అడుగుల ఎత్తులో ఉన్నాయి. రెండో స్థానంలో బెంగళూరులోని విగ్రహం ఉండగా మూడోది ద్వారపూడి అది యోగి విగ్రహం యోగ ముద్ర లో రూపొందించారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.